**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : 19 ఏప్రిల్, 2023.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం :** **గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణంలోని నులకపేట ప్రాంత సమీపంలోని కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ...**

**అర్యా!**

గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణంలో నులకపేట సమీపంలోని ఎమ్మెల రామయ్య, బ్రహ్మానందపురం తదితర 9 కాలనీలలో ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 2 వేల కుటుంబాలు నివాసముంటున్నారు. వీరంతా దాదాపు 40 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఉంటున్నారు. ఇప్పటికీ వారికి ఇంటి పట్టాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాలు లేవు. వీరంతా ఇంటిపన్ను, కరెంటు కనెక్షన్లు కలిగి ఉన్నారు. అయినా ఇప్పటి వరకు రోడ్లు, మురుగుకాలువలు, డ్రైనేజిల వంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించలేదు. వీధి దీపాలు లేవు. గుంటల మెట్లు, మట్టిరోడ్లపైనే నడవాల్సి వస్తున్నది. మురుగునీరు, వర్షపునీరు పోయే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటితో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కాలనీల్లో సి.సి.రోడ్లు, అవసరమైన డ్రైనేజి నిర్మాణం చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజల అవసరానికి తగు విధంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

విభజన చట్టం ప్రకారం ఈ ప్రాంతం డి.ఫారెస్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీల్లో ఉంటున్న వారికి ఇళ్ళపట్టాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి